**325 వ అధ్యాయం**

## ٣٢٥ - بَابُ النَّهْيِ عَنْ قَوْلِ الإِنْسَانِ: مُطِرْنَا بِنَوْءِ كَذَا

## ఫలానా నక్షత్రం మూలంగా మాకు వర్షం కురిసింది అని చెప్పరాదు

١٧٣٣ - عَنْ زَيْدِ بْنِ خَالِدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: صَلَّى بِنَا رَسُولُ اللهِ ﷺ صَلاةَ الصُّبْحِ بِالحُدَيْبِيَةِ فِي إِثْرِ سَمَاءٍ كَانَتْ مِنَ اللَّيْلِ، فَلَمَّا انْصَرَفَ أَقْبَلَ عَلَى النَّاسِ، فَقَالَ: «هَلْ تَدْرُونَ مَاذا قَالَ رَبُّكُمْ؟» قَالُوا: اللهُ وَرَسُولُهُ أَعْلَمُ. قَالَ: «قَالَ: أَصْبَحَ مِنْ عِبَادِي مُؤْمِنٌ بِي، وَكَافِرٌ، فَأَمَّا مَنْ قَالَ مُطِرْنَا بِفَضْلِ اللهِ وَرَحْمَتِهِ، فَذلِكَ مُؤْمِنٌ بِي كَافِرٌ بِالْكَوْكَبِ، وَأَمَّا مَنْ قَالَ: مُطِرْنا بِنَوْءِ كَذا وَكذا، فَذلكَ كَافِرٌ بِي مُؤْمِنٌ بِالْكَوْكَبِ» متفقٌ عليه. وَالسَّماءُ هُنَا: المَطَرُ.

1733. హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) మాకు హుదైబియా ప్రాంతంలో ఫజ్ర్ నమాజ్ చేయించారు. వర్షం కురిసిన రాత్రి తర్వాత జరిగిన సంఘటన ఇది. నమాజ్ ముగిసిన తర్వాత ఆయన ప్రజలవైపు తిరిగి, “మీ ప్రభువు, ఏమన్నాడో తెలుసా?” అని అడిగారు. దేవుడికి, దైవప్రవక్తకే బాగా తెలుసు అని చెప్పారు వారు. అప్పుడాయన దేవుడు ఇలా అన్నాడని వారికి చెప్పారు: తెల్లవారేటప్పటికి నా దాసుల్లో కొందరు నన్ను విశ్వసించారు, మరికొందరు తిరస్కరించారు. దైవానుగ్రహం వల్ల, ఆయన కారుణ్యం వల్ల మాకు వర్షం కురిసింది అని చెప్పినవారు నన్ను విశ్వసించారు, నక్షత్రాల (శక్తి)ను తిరస్కరించారు. దీనికి భిన్నంగా ఫలానా ఫలానా నక్షత్రం మూలంగా వర్షం కురిసిందని చెప్పినవారు నన్ను తిరస్కరించారు, నక్షత్రాలను విశ్వసించారు. (బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని అజాన్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

విశ్వంలో జరిగే పనులు, సంఘటనలన్నిటికీ మూల కారకుడు దేవుడు ఒక్కడే. బాహ్యపరంగా వాటికి ఏవైనా కారణాలుండవచ్చు. కాని అంతిమంగా ఈ పనులన్నిటికీ కారకుడిగా దేవుణ్ణే భావించాలి. ఈ నమ్మకంతో కొన్ని కొన్ని సందర్భాల్లో పనులు ఫలానా కారణాల వల్ల జరిగాయని చెప్పటంలోనూ తప్పులేదు. కాని బహుదైవారాధకులు భావించినట్లు కారణాలనే కర్తలుగా భావించరాదు.